తెలంగాణ సమాజం

# ఫెన్సింగ్ క్రీడాకారుడు పార్థసారథికి చేయూత..

## క్రీడలకు చేయూత అందించిన మానవతా మూర్తి కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి

(కులకచర్ల : తెలంగాణ సమాజం : డిసెంబర్ : 22)

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల కేంద్రానికి చెందిన ప్రజా గొంతుక రిపోర్టర్ ఘంటసాల పెంటయ్య తనయుడు పార్థసారథి హైదరాబాద్ లోని హకీంపేట్ క్రీడా పాఠశాలలో విద్యనభ్యసిస్తూ గత నెల జమ్ము కాశ్మీరులో జరిగిన 68వ నేషనల్ ఫెన్సింగ్ క్రీడలలో 11 రాష్ట్రాలపై విజయ దుందుభి మోగించి, ఫైనల్ మ్యాచ్ లో పంజాబ్ పై గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలను తీసుకురావడం జరిగింది.ఈ విజయంతో ఈనెల డిసెంబర్ 29న కేరళ రాష్ట్రంలో జరగబోయే నేషనల్ ఫెన్సింగ్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్ర తరపున ఎంపిక కావడం జరిగింది. క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి మానవతా దృక్పథంతో కేసర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి పార్థసారథి ఖర్చుల నిమిత్తము చేయూత అందించినారు.ఎల్లప్పుడు కేసర్ ట్రస్టు నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటుందని క్రీడాకారునికి చేయూతనందించారు.విద్య,వైద్యం ఉపాధి రంగాలకు చేయూతనందించి ఎల్లలు లేని సేవా దృక్పథంతో మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న కేఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి క్రీడాకారుడు పార్థసారథికి కేరళ వెళ్ళడానికి అండగా నిలిచి భరోసా కల్పించడం వలన వారి తల్లిదండ్రులు ఘంటసాల పెంటయ్య,పద్మ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# నూతన వధూవరును ఆశీర్వదించిన మాజీ శాసనసభ్యులు పెద్ది

తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో

చెన్నారావుపేట మండలం పాపయ్యపేట ( ధర్మ తండా ) గ్రామానికి చెందిన బోడ ఉదయ్ సింగ్ %డ% పావని లా వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించడం ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, యూత్ మండల కన్వీనర్ పి ఏ సి ఎస్,చైర్మెన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు పార్టీ నాయకులు పాల్గొన్నారు





# గుర్తు తెలియని జంతువుల దాడిలో ఆవు దూడ మృతి

కల్వకుర్తి తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 22



వెల్దండ మండలంలో చెరుకూరు గ్రామానికి చెందిన దాసరి రమేష్ అనే రైతు ఆదివారం రాత్రి తన వ్యవసాయ పొలం వద్ద దూడను కట్టేసి ఇంటికి వచ్చినాడు. తిరిగి సోమవారం ఉదయం వెళ్లి చూడగా మృత్యువాత పడి ఉంది. దూడ పై గుర్తుతెలియని అడవి జంతువులు దాడి చేసి చంపినట్లు గుర్తించి. అటవీశాఖ అధికారి లలితకు సమాచారం అందించారు. సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన దూడను. పద ముద్రలను పరిశీలించారు. ఆ ఆవు దూడ విలువ సుమారుగా 25000 వరకు ఉంటుందని రైతు దాసరి రమేష్ బోరున విలపించారు. వెల్దండ మండలంలోని గ్రామాల రైతులు తన పోలాల వద్ద ఇనుప కంచెలను ఏర్పాటు చేసుకొని అందులో పశువులను. తెగ దూడలను కట్టేసుకొని రక్షించుకోవాలని మండల అటవీశాఖ అధికారి లలిత ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నీలం శ్రీను అల్లే లక్ష్మయ్య ,తాంద్ర కొండల్, గోరేటి జగన్, గుదే బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ అంబేద్కర్ కళాభవన్

## మహిళలు ఎదిగి వారి కాళ్లపై వాళ్ళు నిలబడాలి !!

మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 23



మహిళలు ఎదిగి వారి కాళ్ళపై వాళ్లు నిలబడాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మగువ స్వశక్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆరోహి సూయింగ్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో మహబూబ్ నగర్ పట్టణం లోని, అంబేద్కర్ కళాభవన్ లో మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఈరోజు మొదటి అడుగు వేస్తున్నారని, రానున్న రోజుల్లో ఎన్నో గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . ప్రభుత్వ పరంగా, నా పరంగా ఏ సహాయం అవసరమైన చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. మహిళలు బయటికి వెళ్ళితే మన దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. తెలంగాణలోని మీరు చేసే ప్రొడక్టు నంబర్ వన్ గా కావాలని, మీరు తయారు చేసే వస్తువులకు మార్కెటింగ్ సృష్టించుకోవాలని ఆయన చెప్పారు. సెట్విన్, మహేంద్ర, ఇన్ఫోసిస్ లాంటి సంస్థలతో యువతకు నైపుణ్య శిక్షణ ఇప్పించే విధంగా చర్యలు తీసుకున్నామని, 64 కోట్లతో ఐటిఐ కళాశాల ను ఎటిసి సెంటర్ గా అభివృద్ధి చేసుకొని ఆరు కోర్సులు ప్రారంభించడం జరిగిందని ఈ కోర్సులలో 170 మంది బాలికలు శిక్షణ పొందుతున్నారని, ఆయన చెప్పారు. భవిష్యత్తు లో మహబూబ్ నగర్ తిర్పూర్ గా అభివృద్ధి చెందేందుకు అందరం కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంబ్రాయిడరీ వర్క్ మిషన్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే గారిని ఘనంగా నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంస్థ ప్రతినిధులు సంధ్య, సింధు, శిరీష, కిరణ్ మై మరియు మహిళలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పట్టణం

**సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్(ఎస్సి), ఎంవిఎస్ కళాశాల, క్రిష్టియన్ పల్లి రానున్న నాలుగు సంవత్సరాలు విద్యకు, ఉపాధికి స్వర్ణయుగం గత పది సంవత్సరాలుగా జరిగిన లోటు పాట్లను సరిచేస్తాం.ప్రతి ఆదివారం తప్పనిసరిగా ఏదైనా ఒక ప్రభుత్వ విద్యాలయంలో శ్రమదానం కార్యక్రమం చేస్తాం**

మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 23



మీ లక్ష్యం వైపు మీ దృష్టి ఉండాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల పరిధి లోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి ఆయన అల్పాహారం తీసుకున్నారు. అంతకుముందు హాస్టల్ పరిసర ప్రాంతాలతో పాటు గా హాస్టల్ గదులను, కిచెన్ ను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీళ్ళు, నిధులు , నియామకాలు, కొరకు తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో ఉద్యోగాలు వదిలి ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నామని గత పది సంవత్సరాలుగా ఏమి సాధించలేదని, మరి ఒక్క సంవత్సరం లోగా సాధ్యం. అవుతుందా అని ఆయన ప్రశ్నించారు. ఒక కుటుంబం కోసం తెలంగాణ తెచ్చుకోలేదని, మీ భవిష్యత్తు కోసం తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ఆయన స్పష్టం చేశారు. అందుకే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలం అంతా కూడా విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, ఆయన చెప్పారు. మేము కూడా ప్రభుత్వం పాఠశాల లో, కళాశాల లో హాస్టల్ ల్లో చదువుకున్నామని ఆయన తెలిపారు. డిగ్రీ, పిజి ల్లో కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి జీవితం లో స్థిరపడతారని, సమయం చాలా విలువైనదని , సమయాన్ని. వినియోగించుకోవాలని , అశ్రద్ధ చేస్తే భవిష్యత్తు లో ఇబ్బందులు ఎదుర్కొంటారని ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ హాస్టల్ ను సందర్శించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కారిస్తారని చెప్పారు. మీకు కావాల్సిన అన్ని రకాల మౌళిక వసతులు ఏర్పాటు చేస్తామని, పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల లిస్టు ఇవ్వాలని వార్డెన్ కి సూచించారు. మంచిగా చదువుకొని జీవితంలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం హాస్టల్ ఆవరణలో శ్రమదానం చేసి హాస్టల్ మైదానంలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, మొక్కను నాటి నీళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ రాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు అజ్మత్ అలి, ఫయాజ్, పోతన్ పల్లి మోహన్ రెడ్డి, జేసిఆర్, మోయిజ్, కిషన్ నాయక్, గోవింద్ యాదవ్, పోల శ్రీనివాస్ , మున్సిపల్ కౌన్సిలర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హోంమంత్రి అమిత్ షాను క్యాబినెట్ నుండి బర్తరప్ చేయాలి.....

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన !!!

## మద్దతు తెలిపిన ముదిరాజ్,దళిత సంఘాలు

మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 22




కేంద్ర హోం మంత్రి అమిత్ షాను వెంటనే కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అంబేద్కర్ జన్మదినాన్ని నాలెడ్జ్ దినంగా 150 దేశాలు జరుపుకుంటున్నాయని, అంతటి మహా మేధావిని నిండు పార్లమెంటు అంబేద్కర్ను అవమానించడం చూస్తే కేంద్ర మంత్రి అమిత్ షా అవగాహన, కులతత్వం, మనవాళ్ళ పోకడలు, అంబేద్కర్ పోరాటం పట్ల అవగాహన రాహిత్యం బయటపడిందని ఆయన అన్నారు. రాజ్యాంగానికి ముందు ఎస్సీ ఎస్టీలు, బీసీలకు దేవుని మొక్కే అవకాశం కూడా లేదన్న సంగతి కూడా మరిచారని, భారతదేశ రాజ్యాంగం వలన మాత్రమే ఎస్సీ ఎస్టీ బీసీలకు దేవుణ్ణి మొక్కే అవకాశం దక్కిందని ఆయన అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అమీషా కేంద్ర మంత్రి కాగలిగారని, పౌర హక్కులు రాజ్యాంగం వలన లభించాయని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు మైత్రి యాదయ్య అన్నారు. కేంద్ర క్యాబినెట్లో అమిత్ షా కొనసాగే అర్హత కోల్పోయారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జోక్యం చేసుకొని వెంటనే అమిత్షాను భర్త రఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంటు సాక్షిగా అవమానించిన కేంద్ర మంత్రి అమీషాను వెంటనే బర్తరపు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి మొల్కలపల్లి గోపాల్ లు కోరారు. తక్షణమే ప్రధానమంత్రి జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షాను దేశద్రోహిగా ప్రకటించి, కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని మహిళా జర్నలిస్టు నాయకురాలు సాజిదా సికిందర్ డిమాండ్ చేశారు. దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బ్యాగరి వెంకటస్వామి, మంత్రి నరసింహయ్య, కాంగ్రెస్ నాయకులు కంచిమి లక్ష్మణ్ తదితరులు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే క్యాబినెట్ నుండి బర్తరపు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా బాధ్యులు మెట్టుకాడి ప్రభాకర్, పసుపుల శ్రీనివాస్, జాతీయ కమిటీ సభ్యులు ఎండి మొయిజ్, జిల్లా నాయకులు జంగం దిలీప్ కుమార్, ఎంఏ అలీం సిద్దీకి, మహనీయుల శోభాయాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాతూరి రమేష్,కాలే నరేందర్, గోకులం వెంకటేష్, జర్నలిస్ట్ మిద్దె బాలరాజు, కాడం రాఘవేందర్, జర్నలిస్ట్ మేకల శ్రీనివాస్ ముదిరాజ్,కెమెరామెన్ శివ,జర్నలిస్ట్ రాములు, నర్సింలు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభలో అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేసిన

## కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే

## రాజీనామా చేసి, క్షమాపణలు చెప్పాలి.

**దోమ డిసెంబర్ 23 తెలంగాణ సమాజం రిపోర్టర్**

మొన్న జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నరసనగా ఈరోజు దోమ మండలం బొంపల్లి గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగింది...ఈ కార్యక్రమంలో పలు నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ మాకు దేవుడితో సమానం అని అలాంటి మహనీయుడిని ఒక్కసారి కాదు ఎన్నిసార్లు అయినా తలుస్తాం అన్నారు, భారత రాజ్యాంగానికి మూలం పార్లమెంటరీ వ్యవస్థ అలాంటి సభలో అంబేద్కర్ గారిని అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను మేము త్రీవ్రంగా ఖండిస్తున్నామని...ఈ కార్యక్రమంలో పెద్దలు రామన్న మాదిగ, ఆర్.రాములు, %ణ%.వెంకటేష్, రమేష్, జంగయ్య, మైనార్టీ నాయకులు, షేర్ ఖాన్, మొయిన్ పాషా, మొయిజ్, అంబేద్కర్ సంఘం సభ్యులు మహేష్ లక్కీ, శ్రీకాంత్, నర్సింహా, చరణ్, అరుణ్, మరియు గ్రామ మైనార్టీ సోదరులు రియాజ్, బషీర్, హైమద్, తదితరులు పాల్గొన్నారు





# బిజెపి బలపరిచే ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరు?

**- డాక్టర్ బండారి రాజ్ కుమార్ బిజెపి అధిష్టానం పచ్చ జెండా ఊపనుందా?**

**పెద్దపెల్లి జిల్లా డిసెంబర్-22**

బరిలో నిలిచేందుకు చాలామంది ఆశవాహులు తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారు.

బిజెపి హై కమాండ్ మాత్రం అభ్యర్థిని ప్రకటించేందుకు ఆచితూచి అడుగులు వేస్తుంది.ఇప్పటివరకు అభ్యర్థిత్వం తమకే ఖరారు అవుతుందని ధీమాతో ఉన్న పార్టీ సీనియర్ నాయకులు వెనక్కి తగ్గినట్టు పార్టీలో వినిపిస్తుంది. గతంలో ఎమ్మెల్సీగా పోటీ చేసి ఓడిపోయిన నేతలను బిజెపి వెనుకంజ లో ఉంచడంలో మరింత ఉత్కంఠ పెరిగింది ఎవరిని అభ్యర్థిగా ప్రకటించాలని విషయంలో పార్టీ అధిష్టానం ఉక్కిరి బిక్కిరి లో ఉంది. ఇందులో కొందరి పేర్లు క్షుణ్ణంగా పరిశీలిస్తుందని సమాచారం.

ఈసారి గెలుపు గుర్రం తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఫోర్స్ ఫౌండర్ గత సంవత్సర కాలంగా అన్ని జిల్లాలను మండలాలను సందర్శిస్తూ అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కష్టపడుతున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్వతహాగా సింగరేణి బిడ్డ అయినా రాజ్ కుమార్ కు గోదావరిఖని నుంచి గోలేటి వరకు ప్రజలందరూ మద్దతు తెలుపుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో సేవలందిస్తూ అలాగే ప్రజల్లో ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ప్రజలు ఆశీస్సులతో తెలంగాణ గ్రాడ్యుయేట్ ఫోర్స్ స్థాపించిన డాక్టర్ బండారి రాజ్ కుమార్ అటు వైద్య రంగంలో విద్యారంగంలోనూ ప్రజా సేవలో ఏమాత్రం తీసిపోలేదు ప్రజల్లో గట్టి పట్టును సంపాదించుకున్న డాక్టర్ బండారి రాజ్ కుమార్ బిజెపి అధిష్టానం పచ్చ జెండా ఊపనుందా? ఇది ఇలాగే ఉండగా ఆర్ఎస్ఎస్ ఏబీవీపీ బిజెపి కీలక నేతలతో సత్సంబంధాలు ఉన్నట్టు సమాచారం

**బీసీ సీఎం ని ప్రకటించిన బిజెపి బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థిని ప్రకటించబోతుందా?**

దీనికి తోడుగా బీసీ సామాజిక వర్గం సంఘాలు భారీ మద్దతుతో పాటు మున్నూరు కాపుల మద్దతుతో అటు వీరు స్థాపించిన టీ జి ఫ్ గ్రాడ్యుయేట్ ఫోర్స్ మెంబర్స్ వారి ఆశీస్సులతో ఎమ్మెల్సీ బరిలో దిగనున్నారు. ఇదిలా ఉండగా గతంలో తెలంగాణ సాయుధ పోరాటంలో గాంధీ మెడికల్ జూనియర్ కాలేజ్ డాక్టర్ అసోసియేషన్ లో విధులు నిర్వహిస్తూ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. నరేంద్ర మోడీ విధివిధానాల్లో అనుచరిస్తూ ఆచరిస్తూ వారి అడుగుజాడల్లో సాగుతున్నారు..



# పరిగి లో..మాల మహానాడు వ్యవస్థాపకులు మాన్య శ్రీ క్రీ.శే.పివి రావు గారి వర్ధంతి :

**చౌడపూర్ తెలంగాణ సమాజం ప్రతినిధి )**

క్రీ. శే.. కేంద్ర మాజీ మంత్రి శ్రీ గడ్డం వెంకట స్వామి వర్ధంతి సందర్భంగా పరిగి పట్టణం లో డా.అంబేద్కర్ విగ్రహం దగ్గర వారికి నివాళులు అర్పించటం జరిగింది అదే విదంగా పరిగి పట్టణంలో బాల సధనము అనాధ ఆశ్రమం లో పిల్లలకు అరటి పండ్లు పంపిణి చేయడం జరిగింది బడుగు బలహీన వర్గాల కోసం ఏంతో కృషి చేసిన నాయకులు కాక కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి అందుకే అయనను పేదల గుడిసేలా వెంకటస్వామి అని అని అంటారు అని వాళ్ళు చేసిన సేవలను పలువురు నాయకులు గుర్తు చేసుకోవడం జరిగింది వారి ఆశయాలు ముందుకు తీసుకొని పోవాలి ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చౌడపూర్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకెపల్లి శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు, జిల్లా సలహాదారులు కే. అనంత రాములు మరియు జిల్లా సలహాదారులు వసంత్ కుమార్, జిల్లా సోషల్ మీడియా ఎల్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.పరిగి పట్టణ అధ్యక్షులు బి. చెందు పూడూర్ నర్సింలు బి. శ్రవణ్ కుమార్ బి. రాములు బి. ప్రేమ్ కుమార్ పూల శ్రీను.



# యువతకు ఉపాధి రూప కల్పనకు కృషి

**- మార్పు కోసమే రాజకీయాల్లోకి**

**- మానకొండూర్ ఆత్మీయ సమ్మేళనం లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**కరీంనగర్**

తెలంగాణ నిరుద్యోగ యువత కు ఉద్యోగ రూపాకల్పనతో పాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుంటానని,కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.. ఆదివారం మానకొండూరు మండల కేంద్రంలో పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. అంతకుముందు మానకొండూర్ మినీ ట్యాంక్ బండ్ నుండి భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు వెల్లడించారు.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు మూడు సంవత్సరాల పాటు ప్రభుత్వము నిరుద్యోగ భృతి అందజేయాలని పేర్కొన్నారు... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొట్టి నా జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 50వేల ఉద్యోగాలను నియమించిందని గుర్తు చేశారు.. ఉద్యోగ నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలు తెలిసిన విద్యావంతులు రాజకీయాల్లోకి వస్తే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.. చదువుకున్న ప్రతి ఒక్కరికి ఉద్యోగం రాదని.. ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం పరిశ్రమలు నెలకొల్పిఉపాధి



అవకాశాలు కల్పించాలని కోరారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనని గెలిపిస్తే నిరుద్యోగ యువత గొంతుకగా మండలిలో వారి సమస్యలు పరిష్కరిస్తానని వెల్లడించారు.. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మెదక్ జిల్లాలోని చాలా ప్రభుత్వ కళాశాలలో ఫీజు రియంబర్స్మెంట్ వసూలు కాక విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం దారుణమని.. అన్నారు.. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థి సమస్యలు పరిష్కరించాలని కోరారు...గత 120 రోజులుగా ఉమ్మడి 4 జిల్లాల పరిధి లోపర్యటించానని.చాలా సమస్యలు తన దృష్టికి వచ్చాయని వారి సమస్యల పరిష్కారానికి ముందుంటునని ముందుంటానని అన్నారు. కేజీ టు పీజీ



వరకు అన్ని రంగాలపై అవగాహన ఉన్న తనను రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు... విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.. విద్యారంగం నుండి వచ్చిన తనకు ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందని.. నిరుద్యోగ నిర్మూలనకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నానని వెల్లడించారు...గతంలో గెలిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీలు నిరుద్యోగుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు... వివిధ ప్రభుత్వ రంగ సంస్థలలో చాలావరకు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. గురుకుల,, మోడల్, కేజిబివి లలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకై కృషి చేస్తానని అన్నారు.. ప్రభుత్వ గురుకులాలలో కీచన్, మెస్,కేర్ టేకర్ సిస్టం నుసఫరెట్ వ్యవస్థ ను ఏర్పాటు చేయాలనిఅన్నారు.. గత 11 రోజులుగా సర్వ శిక్ష అభియాన్ తమ న్యాయమైన డిమాండ్ల కోసం రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారని.. త్వరలోనే వారికి ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు... 317 జీవో ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు..

# వ్యవసాయ పొలాల్లో మనుషులకు తాకుతున్న కరెంటు తీగలు పట్టించుకోని కరెంటు సిబ్బంది

**దోమ డిసెంబర్ 23 తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి నియోజకవర్గం దోమ మండలంలోని తిమ్మాయపల్లి గ్రామంలో శిమే రమేష్ పొలంలో కరెంటు తీగలు మనుషులకు చేతులకు తాకే విధంగా ఉన్నాయి రమేష్ కరెంటు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు ఇప్పటికైనా మనుషులకు ఎలాంటి హానికరం జరగకముందే దానిపై చర్యలు తీసుకోవాలని రమేష్ తెలపడం జరిగింది



# డా: బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన తుళ్లూరి

## - యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. తుళ్లూరి

**పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్ సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగాణంలో నిర్వహించు డా: బి.ఆర్ అంబేద్కర్ క్రికెట్ టోర్నమెంట్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి. బ్రహ్మయ్య ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.కాగా అశ్వాపురం సీఐ.అశోకరెడ్డి మరియు మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత రిబ్బన్ కట్ చేయగా, తుళ్లూరి బ్రహ్మయ్య గారు బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మందు, గుట్కా, గంజాయి, సిగరేటు లాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరిక దారుడ్డానికి, ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులు ప్రతి ఒక్కరూ సోదర భావంతో శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. ఈ టోర్నమెంట్ పాల్గొంటున్న క్రికెట్ క్రీడాకారులకు మరియు టోర్నీ నిర్వహిస్తున్న నిర్వాహకులు కు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేములపల్లి రమేష్, వలబోజు మురళీకృష్ణ,మల్లెం కరణ్ కుమార్,యువజన ఉపాధ్యక్షుడు భూక్య సాయికిరణ్,మరియు కందుల శ్రీనివాస్ రావు, రాయల రాజేష్,టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



